


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 123 — రంగారెడ్డి — ఆదివారం 27 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ



# రోడ్లను పరిసరాలను శుభ్రం చేద్దాం స్వచ్ఛ భారత్ లక్ష్యంగా అడుగులు వేద్దాం.!

**-బహిరంగ ప్రదేశాలలో చెత్త పడవేయడం సమాజానికి హాని చేయడమే - సర్పంచ్**




**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'స్వచ్ఛతా హి సేవా -2026' సెప్టెంబర్ 17- అక్టోబర్ 02రిస్వచ్ఛత సేవా జాతీయ ఆరోగ్య మిషన్ 'స్వచ్ఛతా హి సేవా 2026' కార్యక్రమం లో భాగంగా తాజ్ పూర్ గ్రామంలో గత రెండు రోజులుగా జరిగిన వినాయక నిమజ్జనాల ఊరేగింపు సందర్భంగా చౌరస్తాలలో, ప్రధాన రహదారి, వీధి రోడ్లపైన , బాణాసంచా చెత్త, పువ్వులు, రంగు కాగితాలు తదితర పేరుకుపోయిన చెత్త ను గ్రామ సిబ్బంది తో శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పరిసరాలను,రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త ను పడవేయడం అంటే మన ఆరోగ్యాన్ని మనమే పాడుచేసుకోవడం అని, ప్లాస్టిక్ తదితర చెత్త మన పరిసరాల్లో పడవేయకుండా సమీప చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని గ్రామప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వోకల్ ఫర్ లోకల్ కార్యక్రమం విజయవంతం

**- భారతీయ జనతా పార్టీ -**
**- ఎస్.టి మోర్చా,జగిత్యాల జిల్లా**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్" లో భాగంగా, రాయికల్ పట్టణం లో "వోకల్ ఫర్ లోకల్" జిల్లా ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో డా తిరుపతి నాయక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. "వోకల్ ఫర్ లోకల్" అంటే మన ప్రాంతం, జిల్లా లేదా రాష్ట్రంలో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేసి, వినియోగించి, స్థానిక ఉత్పత్తిదారులు, రైతులు, కళాకారులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం. స్థానికంగా లభించే బియ్యం, పప్పులు, చిరుధాన్యాలు, వేరుశెనగ, నువ్వులు, మిరపకాయలు, తేనె, పసుపు, వెదురు, బొంగు హస్తకళలు, చేనేత వస్త్రాలు, మట్టి పాత్రలు, మట్టి దీపాలు, పచ్చళ్లు, మసాలాలు, మహిళా సంఘాలు తయారు చేసే గృహోపయోగ వస్తువులు, గిరిజన సంప్రదాయ హస్తకళలు వంటి ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ పెరగడం ద్వారా స్థానిక రైతులు, కళాకారులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు ఆదాయం పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు దేశీయ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమం ఎస్.టీ మోర్చా మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ గంగాధర్ నాయక్, మండల అధ్యక్షులు సుమన్ నాయక్, సర్పంచ్ రాజేందర్ నాయక్, పరశురాం నాయక్ ల ఆధ్వర్యంలో నిర్వహిచడం జరిగింది. స్థానికంగా కొనుగోలు చేద్దాం--స్థానిక వ్యాపారాన్ని బలోపేతం చేద్దాం -- ఆత్మనిర్భర్ భారత్‌కు తోడ్పడదాం.

# ప్లాస్టిక్‌కు స్వస్తి.. స్టీల్ గ్లాసుల వినియోగం ముద్దు

**- హోటల్ యజమానులకు 100 స్టీల్ గ్లాసుల పంపిణీ**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్విరాన్మెంట్ వీక్ సందర్భంగా లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో హోటల్ యజమానులకు స్టీల్ గ్లాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ గ్లాసుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో 100 స్టీల్ గ్లాసులను హోటల్ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ వాసం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా స్టీల్ గ్లాసులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్కరి బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ లయన్ సుధావేణి మురళి గౌడ్, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్, మచ్చ శేఖర్, వాసం స్వామి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సంకోజి అశోక్, సామల సత్యనారాయణ, ఆడెపు రాంప్రసాద్, పారి పెల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు సమయం ఇవ్వాలి

**- పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రులదే ముఖ్య పాత్ర**
**- ప్రముఖ సైకాలజిస్ట్ డా. అడ్డిగ శ్రీనివాస్**
**- విస్డం స్కూల్ ఆధ్వర్యంలో "హ్యాపీ పేరెంటింగ్" కార్యక్రమం**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26**పట్టణంలోని విస్డం హైస్కూల్ ఆధ్వర్యంలో 21వ శతాబ్దంలో పిల్లల పెంపకం తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాల గురించి "హ్యాపీ పేరెంటింగ్" అనే కార్యక్రమాన్ని శివాజీ రెడ్డి గార్డెన్లో 700 మంది తల్లిదండ్రులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లైఫ్ స్కిల్ పేరెంటింగ్ కోచ్ డాక్టర్ అడ్డిగ శ్రీనివాస్ మాట్లాడుతూ పోషకులు టైం, టచ్, ట్రస్ట్, టాక్ లాంటి నాలుగు టీలను పాటించాలని, పిల్లలను తప్పు పట్టకుండా వారు చేసే తప్పులు మాత్రమే సవరించాలి అని పిల్లవాడు మారడంలో 80% తల్లిదండ్రులదే కారణం ఉంటుందని తెలిపారు. పిల్లల వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రుల బాధ్యతే ప్రముఖంగా ఉంటుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వాంగీన వికాసంలో భాగంగా మానసిక తరగతులు వికాస తరగతులు లైఫ్ స్కిల్ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే పోషకులకు కూడా ప్రత్యేకంగా పేరెంటింగ్ తరగతులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ప్రముఖ సైకాలజిస్టులచే నెలకు ఒకసారి విద్యార్థులకు, మూ డు నెలలకు ఉపాధ్యాయులకు, 6 నెలలకు ఒకసారి తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదితారెడ్డి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన సీడీపీవో

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26**

జగిత్యాల జిల్లా మెట్పల్లి సీడీపీవో దరోజు పద్మను కరీంనగర్ ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెట్పల్లి పట్టణ సెక్టార్ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు ఒక్కో అంగన్‌వాడీ కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున మూడు నెలలకు రూ.3,000 చొప్పున మొత్తం రూ.63,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. ఈ మేరకు సెప్టెంబర్ 26న ఫిర్యాదుదారుడి నుంచి ఆమె కార్యాలయ ఆవరణ వెలుపల రూ.63,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సీడీపీవో దరోజు పద్మను అరెస్ట్ చేసి కరీం నగర్ లోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.



# ట్యాంక్‌బండ్‌పై లయన్స్ సేవా జలధార

**- భక్తులకు 25 వేల తాగునీటి బాటిళ్ల పంపిణీ**



**కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 25:** గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 హెచ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, ప్రభుత్వ అధికారులు, సేవా సిబ్బంది, కార్మికులు, ప్రజలకు 25 వేల తాగునీటి బాటిళ్లను పంపిణీ చేశారు.లయన్ కోతపల్లి రాంబాబు, పి ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అశోక్‌కుమార్ స్వైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడి సేవలో భక్తులు భక్తుల సేవలో లయన్స్ అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎక్కడైతే అవసరం ఉంటుందో అక్కడ లయన్స్ సేవలు ఉంటాయి అనే నినాదానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గణేష్ పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం 2,500 ఎకో ఫ్రెండ్లీ గణేష్ విగ్రహాలను పంపిణీ చేసిన విషయాన్ని తెలియజేశారు.కార్యక్రమ సలహాదారు లయన్ కొత్త రామారావు మాట్లాడుతూ భవిష్యత్తులో బాల్య క్యాన్సర్, యువత, విజన్ తదితర రంగాల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.లయన్ వాసి బాల వెంకటేశ్వర్లు, లయన్ రామచందర్ రాజు, లయన్ ఎం. మోహన్ తదితరులు సహకరించారు. డిస్ట్రిక్ట్ 320 హెచ్ పరిధిలోని వివిధ లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు, అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, రీజియన్, జోన్ చైర్‌పర్సన్లు, సీనియర్ లయన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో శనివారం రోజున భద్రపద పౌర్ణమి సందర్భంగా సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పండితులు శివశం కర్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని, పిల్లలు కుటుంబ సభ్యులు అందరూ క్షేమంగా ఉండాలని ఆ సాయిబాబాను దత్తాత్రేయుని వేడుకున్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ చెన్నమనేని హిమవంతరావు, రామకృష్ణ, మహిపాల్ రెడ్డి, పుటుకం రాజారెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, సామాల్ల మధు, సురకంటి నాగిరెడ్డి, రాజేశం, లక్ష్మయ్య, సురేష్, సంతోష్ గౌడ్, పెండం శంకర్, రమేష్, లింబాద్రిగౌడ్, మహిళలు, యువకులు, పాల్గొన్నారు..

# ధీరత్వానికి తెలంగాణ నేల, పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.భూస్వాములను ఎదురించి దొంల అరాచకాలను తరిమి కొట్టి,నిజాం నిరంకుశ పాలన పై, రజాకార్ల రాక్షసత్వం పై, భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు ధరి, గంగాధర్, రమేష్, నాగరాజు, వెంకటేష్, రమేష్, సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

**మైతాపూర్‌లో ఘనంగా సాకలి ఐలమ్మ జయంతోత్సవం**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో శనివారం సాకలి ఐలమ్మ జయంతోత్సవాన్ని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు లంకదాసరి తిరుపతి మాట్లాడుతూ.. సాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రజకుల అభ్యున్నతికి సంఘ సభ్యులంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి-మల్క కొమరయ్య



**సికింద్రాబాద్, వార్తా మిర్రర్, సెప్టెంబర్26**: భూస్వామ్య, నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కొనియాడారు. ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలు, రైతులు, మహిళల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పట్టుదల ఆదర్శమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చేసిన పోరా టాన్ని స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఐలమ్మ పేరుతో ఏర్పాటు చేసిన మహిళా విశ్వవిద్యాలయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. యూనివర్సిటీ సమస్యలను పరిష్క రించి, దేశంలోనే ఆదర్శ మహిళా విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐలమ్మ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎంపీ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంపు

## - ఓయూ క్యాంపస్ నుంచి కోటి వరకు మెరుగైన రవాణా సౌకర్యం

**సికింద్రాబాద్, వార్త మిర్రర్, సెప్టెంబర్ 26:** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీఐడబ్ల్యూయూ) విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు టీజీఎస్‌ఆర్టీసీ బస్సు సర్వీసుల ఫ్రీక్వెన్సీని పెంచింది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ మీదుగా వీసీఐడబ్ల్యూయూ, కోటి వరకు నడిచే పెంచిన సర్వీసులు సెప్టెంబర్ 27 నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో ఓయూ క్యాంపస్‌లో నివసిస్తున్న పీజీ విద్యార్థులతో పాటు వీసీఐడబ్ల్యూయూకు రాకపోకలు సాగించే విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. రోజువారీ ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతో విద్యా, ఇతర విశ్వవిద్యాలయ కార్యకలాపాలకు సకాలంలో హాజ రయ్యేందుకు ఈ సర్వీసులు దోహదపడనున్నాయి. బస్సు సర్వీసుల పెంపుపై వీసీఐడబ్ల్యూయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ హర్షం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ రవాణా అవసరాలపై సానుకూలంగా స్పందించిన రోడ్లు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వి. నాగి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ అంచూరి శ్రీధర్, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



వీసీఐడబ్ల్యూయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గద్దం మల్లేశం మాట్లాడుతూ బస్సుల ఫ్రీక్వెన్సీ పెంపుతో విద్యార్థులు, సిబ్బంది రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. పెంచిన బస్సు సదుపాయాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ పరిపాలన సూచించింది.

# గణనాథుడి వద్ద భక్తులకు అన్నదానం



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 26** చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు రాంనగర్ కాలనీలోని అభ్యుదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ వినాయకుడి మండపం వద్ద శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, స్థానిక 13వ వార్డు. కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడ్, సిఐ మన్మథ కుమార్, హాయత్ నగర్ నీలాద్రి హాస్పటల్ యజమాన్యం పిసాటి జితేందర్ రెడ్డి పిసాటి ఉపేందర్ రెడ్డిపాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి హన్ను, ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, మంచి కంటి భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, అభ్యుదయ యూత్ గౌరవ అధ్యక్షులు తొర్పునూరి బాబు గౌడ్, అధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మార్గం నరసింహ యాదవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల జయరాం గౌడ్, గౌరవ సలహాదారులు చెరుకు అశోక్ గౌడ్, వర్కాల కుమార్, యూత్ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 26** చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం తెలంగాణ సాయుధ పోరాట యోధోమణి "వీరనారి చాకలి ఐలమ్మ" జయంతి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు."వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు" అంటూ ని నాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, మహమ్మద్ హన్ను భాయ్, కో-ఆప్షన్ మెంబర్ బాబా షరీఫ్, నాయకులు దేపరాజు, ఉడుగు రమేష్, బత్తుల దాసు పాల్గొని నివాళులర్పించారు. మున్సిపల్ అధికారులు, సి బ్బం ది, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తార్నాకలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

### -ఐలమ్మకు నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి



**సికింద్రాబాద్, వార్త మిర్రర్, సెప్టెంబర్ 26 :** తార్నాక క్రాస్‌రోడ్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కొన్నే సంపత్ రజక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చ కలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక రజక సంఘం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

### వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి,సెప్టెంబర్26



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మండల కేంద్రంలోని రజక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మున్సిపాలిటీ అధ్యక్షుడు కానుగు బాలరాజు ఆధ్వర్యంలో శనివారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని,ఆమె ధైర్యం,తెగువ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని కొని యాడారు. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం రజాకా ర్లకు ,దొరలకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ ానవుల హక్కుల కమిషన్ స్టేట్ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాద వ్,సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి,గౌరవ అధ్యక్షులు బొల్లారం లక్ష్మీనారా యణ, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మలిగే బాలకృష్ణ,మలిగే నరసింహ, మండల ఉపాధ్యక్షులు ముదిగొం డ వెంకటేశం, కానుగు శివకుమార్, పెదగంటి లింగస్వామి, రజక చౌటుప్పల్ పట్టణ కమిటీ అధ్యక్షులు మలిగే జంగయ్య, మలిగే కృష్ణ, కానుగు శేఖర్, మలిగే శ్రీను, మలిగే చంద్రయ్య, బాత రాజు యాదయ్య, మలిగే శంకర్,రావుల ము త్యాలు, ఎలకరాజు అంజయ్య, బాతరాజు వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ లడ్డూ వేలంలో అరుదైన హ్యాట్రిక్

### రూ.10,10,116లతో ఆల్‌టైమ్ రికార్డు.. వరుసగా మూడోసారి లడ్డూ దక్కించుకున్న గెంజోటి అరుణ్‌కుమార్





**సికింద్రాబాద్, వార్త సెప్టెంబర్ 26 :** చింతల్‌బస్తీ--వీర్‌నగర్ ప్రాంతంలో గణేష్ లడ్డూ వేలం ఉత్సాహభరితంగా సాగింది. ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో గెంజోటి అరుణ్‌కుమార్ వరుసగా మూడోసారి లడ్డూను దక్కించుకుని అరుదైన హ్యాట్రిక్ సాధించారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంలో గణేష్ లడ్డూ రూ. 10,10,116లకు విక్రయమై ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. గత రెండేళ్లుగా లడ్డూను దక్కించుకున్న అరుణ్‌కుమార్.. ఈసారి కూడా విజేతగా నిలిచి వరుసగా మూడోసారి లడ్డూను సొంతం చేసుకున్నారు. దీంతో ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, చింతల్‌బస్తీ--వీర్‌నగర్ ప్రాంత ప్రజల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, స్థానికులు అరుణ్‌కుమార్‌ను ఘనంగా అభినం దించారు. గణనాథుని ఆశీస్సులతో అరుణ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యం, ఐశ్వర్యం, విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

# శ్రీ లక్ష్మీ అంబికా రెసిడెన్సి గణపతి లడ్డును 2 లక్షల16 వేలకు కైవసం చేసుకున్న కే. సుబ్రహ్మణ్యం



- కే. సుబ్రహ్మణ్యానికి లడ్డును అందజేస్తున్న సీనియర్ పాత్రికేయులు మొగిలి నరసింహ

**ఎల్బీనగర్, 26 సెప్టెంబర్ :**గడ్డిఅన్నారం డివిజన్ నేతాజీ నగర్‌లోని శ్రీలక్ష్మీ అంబికా రెసిడెన్సీలో ప్రతిష్ఠించిన గణపయ్య లడ్డూను పోటా పోటీగా జరిగిన వేలం పాటలో రూ. 2,16,900లకు స్థానికంగా నివాసం ఉంటున్న కె. సుబ్రహ్మణ్యం కైవసం చేసుకున్నాడు. పట్టువస్త్రాలను రూ. 95 వేలకు పుల్లారావు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి నిర్వాహకులు విజేతలకు లడ్డూ, పట్టువస్త్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

# గణనాథుడి లడ్డూ వేలంలో రూ.2 లక్షలు

### - వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్ కుటుంబం సొంతం



**బోడుప్పల్, సెప్టెంబర్ 26:** చెంగిచర్ల క్రాంతి కాలనీ రోడ్డు నంబర్ 1, స్ట్రీట్ నంబర్ 4 (ఐమాక్స్ లైట్స్) వద్ద శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. భక్తులు, కాలనీ వాసుల సమక్షంలో నిర్వహించిన వేలంలో వడ్త్యావత్ శ్రీరామ్ నాయక్- -అంజమ్మ కుటుంబం రూ. 2 లక్షలకు లడ్డూను దక్కించుకు ంది. శ్రీరామ్ నాయక్, అంజమ్మ దంపతుల కుమారుడు అరుణ్ కుమార్ నాయక్, కువార్తెలు నందిని, మంజుల కుటుంబ సభ్యుల తరఫున వేలంలో పాల్గొన్నారు. ఇదే స ందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో సైకిల్‌ను కూడా కుటుంబ సభ్యులు గెలు చుకున్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ చేతుల మీదుగా లడ్డూను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరామ్ నాయక్ కుటుంబాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. గణనాథుడి ఆశీస్సులతో కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా చిట్యాల ఐలమ్మ 131 వ జయంతి

**- నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ**

**- శ్రీ మడివాల మాచిదేవుని సన్నిధి రజక సంఘం వద్ద ప్రహరి గోడకు శంకుస్థాపన చేసిన సర్పంచ్**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిది సెప్టెంబర్ 26** చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం రజాకార్లకు, దొరలకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన ంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయలతో శ్రీ మడివాల మాచిదేవుని సన్నిధి రజక సంఘం వద్ద ప్రహరి గోడకు భీమిడి ప్రదీప్ జు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉప స ర్ప ంచ్ బాతరాజు ధనుంజయ, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సి ంగి ల్ విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య, వార్డు సభ్యులు,దేవస్థానం చైర్మన్ కురా ్నల వెంకటేష్, రజక సంగం అధ్యక్షులు బాతరాజు వెంకటేష్, బోడిగే ఆన ంద్, రజక సంగం యువత, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

## ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి**:– తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు జీడిపల్లి గ్రామంలో శనివారం పొడికంటి శ్రీశైలం ఆధ్వర్యంలో ఐలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ....భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మంణీయమన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ఐలమ్మ జీవితం ప్రతీకగా నిలిచిందని తెలిపారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పొడికంటి శ్రీశైలం, బందిగయ్య, రాములు,ఆంజనేయులు, మధు, రమేష్, శివ, బందిగయ్య, ముత్తుమన్న రాఘవేందర్, ముత్తుమన్న బందిగయ్య, వెంకటేశ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం




**నేరేడు గొమ్ము సెప్టెంబర్ 26 వార్త మిర్రర్:**గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శోభ సూపర్వైజర్ సూచించారు. పెర్వాల గ్రామపంచాయతీ పరిధిలోని పెర్వాల-1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం, తొలి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, బాల్య సంరక్షణ, శిశువుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై వివరించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు చిరుధాన్యాలు, పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు.అలాగే చిన్నారులకు అందించాల్సిన సమతుల్య ఆహారం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్య పరిరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పోషణ మాసం కార్యక్రమాన్ని గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, తల్లిదండ్రుల ప్రేమాభిమానాలు కూడా ఎంతో అవసరమని శోభ సూచించారు.

# రైతుల సంక్షేమం,అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించడమే తమ సంఘం ప్రథమ ప్రాధాన్యత

**- చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిది సెప్టెంబర్ 26** రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు రైతు వేదిక వద్ద ఒకటవ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, వైస్ చైర్మన్ పర్నే శివారెడ్డి, డైరెక్టర్ సురుకంటి లక్ష్మమ్మ యాదిరెడ్డి ని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమం వారి ఆర్థిక పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రైతుల సంక్షేమం, అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించడమే తమ సంఘం ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.చౌటుప్పల్ మండలంలోని గ్రావాలను పిలాయిపపల్లి కాలువతో సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తా అన్నారు. . పిల్లాయిపల్లి కాలువకు మరమ్మత్తులు చేయించి ప్రతి ఎకరాకు సాగునీరు అంది స్తామని తెలిపారు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టి భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ కోసనం రాకేష్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొర గోని లింగస్వామి, బండమీది మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊదరి నరసింహ, దోనకొండ కృష్ణ, నల్ల గణేష్ యాదవ్, ఉడత నరసింహ, బోరెం శేఖర్ రెడ్డి, మారుపాకల స్వామి, మట్టపల్లి శ్రీశైలం,అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మౌలాలిలో ఘనంగా పూర్వ స్టేషన్ మాస్టర్ల ఆత్మీయ సమ్మేళనం

**-పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న రైల్వే ఉద్యోగులు..**

**పాటలు, నృత్యాలతో సందడి**



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 26:** మౌలాలిలోని జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (జెడ్ఆర్‌టీఐ)లో శిక్షణ పొందిన పూర్వ స్టేషన్ మాస్టర్లు శనివారం రైల్వే కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మంది రిటైర్డ్ స్టేషన్ మాస్టర్లు తరలివచ్చి తమ పాత మిత్రులను కలుసుకున్నారు. ఉద్యోగ జీవితంలో తమతో కలిసి పనిచేసిన సహచరులను కలుసుకుని అప్పటి అనుబ వాలను, మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే మాజీ స్టేషన్ మాస్టర్లు వీఎస్ఎస్ ప్రసాద్, జి. శ్రీరాములు, టీఎస్ శ్రీకాంత్, డి. శ్రీనివాస శాస్త్రి, డీఎస్ శాస్త్రి, ఆర్‌వీ శ్రీనివాస్ రావు, పిచ్చయ్య నాయక్, వసంత్ విశ్వనాథన్, సుజా, గీత, మల్లిక తదితరులతో పాటు వందలాది మంది పాల్గొ న్నారు.సమ్మేళనంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత రోజులను గుర్తు చేసుకున్నారు. కొందరు తమకు ఇష్టమైన పాటలు పాడగా, మరికొందరు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. వయసును మరిచి ఉత్సాహంగా పాల్గొన్న మాజీ ఉద్యోగులు తమ స్నేహబంధం ఇప్పటికీ చెక్కుచెదరలేదని చాటిచెప్పారు.1972 డిసెంబర్ 7న ప్రారంభమైన జెడ్ఆర్‌టీఐ రైల్వే సిబ్బందికి శిక్షణ అందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. సెమాఫోర్ సిగ్నలింగ్ విధానం నుంచి ఆధునిక సిగ్నలింగ్, ఎలక్ట్రానిక్ వ్యవస్థలు, సాంకేతిక ఆధారిత శిక్షణ వరకు సంస్థ ప్రస్థానం కొనసాగింది. ఈ సంస్థలో శిక్షణ పొందిన అనేక తరాల రైల్వే ఉద్యోగులు తమ సేవల ద్వారా రైల్వే వ్యవస్థకు విశేషంగా సేవలందించారు.50 ఏళ్లకు పైగా క్రితం భారత రైల్వేలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సుదీర్ఘ సేవలందించిన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. తెలంగాణతో పాటు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి మాజీ స్టేషన్ మాస్టర్లు హాజరై ఈ సమ్మేళనాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు.స్నేహం, సేవ, జ్ఞాపకాల కలయికగా సాగిన ఈ సమ్మేళనం తమ జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని మధురానుభూతిగా నిలిచిందని పలువురు మాజీ స్టేషన్ మాస్టర్లు ఆనందం వ్యక్తం చేశారు.....మౌలాలీ జెడ్ఆర్టీఐకి ఘన చరిత్ర

**ఐదు దశాబ్దాలకు పైగా రైల్వే సిబ్బందికి శిక్షణ**

.....దక్షిణ మధ్య రైల్వేలో సిబ్బంది శిక్షణకు కీలక కేంద్రంగా నిలిచిన జోనల్ రైల్వే శిక్షణా సంస్థ (జెడ్ఆర్టీఐ), మౌలాలీ ఐదు దశాబ్దాలకు పైగా సేవలందిస్తోంది. రైల్వేలో ప్రతి సంకేతం వెనుక బాధ్యత, ప్రతి కదలిక వెనుక క్రమశిక్షణ, ప్రతి నిర్ణయం వెనుక వేలాది మంది ప్రయాణికుల భద్రత ఉంటుందని సంస్థ నిర్వాహకులు తెలిపారు.దక్షిణ మధ్య రైల్వే మండలం 1966లో ఏర్పాటైన అనంతరం నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన రైల్వే సిబ్బందిని తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణా సంస్థ అవసరమైంది. ఈ నేపథ్యంలో 1972 డిసెంబర్ 7న మౌలాలీలో జోనల్ రైల్వే శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు. రైల్వే నిర్వహణ, వాణిజ్య, రైలు నడిపే విభాగాల సిబ్బందికి శిక్షణ అందించేందుకు దీనిని ప్రారంభించారు.దక్షిణ మధ్య రైల్వే అప్పటి ప్రధాన అధికారి పి.ఎన్. కౌల్ ఈ సంస్థను ప్రారంభించారు. అప్పటి నుంచి ఐదు దశాబ్దాలకు పైగా వేలాది మంది రైల్వే సిబ్బందికి శిక్షణ అందిస్తూ జెడ్ఆర్టీఐ తన సేవలను కొనసాగిస్తోంది. ప్రతి ఏడాది డిసెంబర్ 7న సంస్థ ఏర్పాటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం.భవనాలు, పునాది రాళ్లతోనే సంస్థ చరిత్ర ముగియదని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్ష ణార్థులుగా సంస్థలోకి అడుగుపెట్టి జ్ఞానం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావంతో బయటకు వెళ్లిన వేలాది మంది రైల్వే సిబ్బందే జెడ్ఆర్టీఐ ఘన చరిత్రకు ప్రతీకలని తెలిపారు.

# దేవరకొండ హరిహర దేవస్థానం వృషభద్రి నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్:** దేవరకొండ పట్టణంలోని హరిహర దేవస్థానం వృషభద్రి నూతన కమిటీ శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దాసపత్రి జగదీశ్వర్ అధ్యక్షులుగా జింకల లింగమయ్య ఉపాధ్యక్షులుగా మసన యాదగిరి ముసిని సత్తయ్య, వెలిజాల సురేష్ జింకల మధు, ప్రధాన కార్యదర్శిగా జల్ల ఆంజనేయులు, కోశాధికారిగా గుండు సురేష్ , ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారిని శాలువాలతో సన్మానించి బాధ్యతలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 2014 నుండి ఇప్పటివరకు కొనసాగిన కమిటీ సభ్యులను సైతం గౌరవంగా శాలువతో సన్మానించి వారి సేవలను దేవాలయం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినదినాభివృద్ధితో దేవాలయం తులతూగుతుందని పేర్కొన్నారు .దేవాలయంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి దుర్గామాత నవరాత్రులు శ్రీరామనవమి వేడుకలను నిర్వహించడంతోపాటు శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. దాతల సహకారంతో దేవాలయం మరింత ముందుకు వెళ్లడానికి నూతన కమిటీ సభ్యులు బాధ్యత మరింత ఉందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా గత పాత కమిటీ సభ్యులను సైతం సన్మానించి వారి సేవలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మహిళలు దేవీ నవరాత్రుల కమిటీని సైతం ఎన్నుకొని భవిష్యత్తు కార్య చరణను ప్రకటించారు . కార్యక్రమంలో కాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పాత కమిటీ సభ్యులు అధ్యక్షులుగా జింకల లింగమయ్య ,ప్రధాన కార్యదర్శిగా దాస పత్రి జగదీశ్వర్ ,కోశాధికారిగా దాసపత్రి రవికుమార్ కొనసాగారని తెలిపారు. ఈ సందర్భంగా మరో కమిటీ సభ్యులు సహాయ కార్యదర్శిగా నీల నవీన్, భూష రాజు కుమార్, పగిడిమర్రి శివ, వనం మహేష్, సహాయ కోశాధికారిగా దాసపత్రి రవికుమార్, జింకల భాను ప్రసాద్, ఈవెంట్ ఆర్గనైజర్ బొడ్డుపల్లి అరవింద్, కార్యవర్గ సభ్యులుగా వనం శ్రవణ్ కుమార్, నేలపట్ల సైదులు ,మంగలి పల్లి నరసింహ, నరాల శ్రీకాంత్, దాశపత్రి రాము, పున్న రమేష్ ,ముసిని వెంకన్న, రాస మల్ల నాగయ్య, వనం ఉమామహేశ్వర్, వెలిజాల శ్రీను ,గడుసు శ్రీనివాస్, గుండు నరేష్ ,ఏలే జగదీశ్వర్ ,రాగిశెట్టి మనోహర్, కడెం అజయ్, మంగినపల్లి కొండయ్య ,నీల సైదులు ,జింకల నరేష్, బొడ్డుపల్లి అనిల్ కువ ార్, నీల చంద్రయ్య, గడిగా వెంకటయ్య ,సూరపల్లి సూర్యనారాయణ, సూర్య పల్లి రాజా రమేష్ ,కామోజ్ వికాస్ ,నూతన కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సైతం అభినందించారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలకు మహిళా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## తెలుగు పాఠశాల సముదాయ సమావేశం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 26** జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, బుగ్గారశీ తెలుగు పాఠశాల సముదాయం కల్లెడ లో తెలుగు పాఠశాల సముదాయ సమావేశం శనివారం రోజు జరిగింది. ఈ సందర్భంగా కల్లెడ పాంశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి మాట్లాడుతూ నేను పాఠశాలలు సందర్శించినప్పుడు తెలుగు ఉపాధ్యాయులు ఎంతో అంకిత భావంతో, ఆసక్తితో భోధిశీచారు అని అన్నారు. ఆర్.పి లు గిరీష్ కుమార్, అనూజ లు తెలుగు ఉపాధ్యాయులతో వారి వారి సమస్యలను అడికి తెలుసుకున్నారు. తర్వాత ఎఫ్ ఏ –2 పరీక్ష ఫలితాలపై సమీక్ష, ఎస్ ఏ పరీక్ష కు సమాయత్తం పై చర్చ జరిగింది. రెవె ఎడియల్ టీచింగ్ గురించి అందరి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. టి ఎల్ ఎం గురించి అందరి పాఠశాల లలో ఎలా ఉందొ తెలుసుకున్నారు. పి ఆర్ ఎస్ –2024 సామర్థ్యశీ..ఎఫ్ఏ, ఎస్ఏ ప్రశ్న పత్రాలు కేవలం పాఠ్యంశాలను సమీక్షించడం, అర్థం చేసుకోవడం, అనవయించడం, విశ్లేశించడం, తార్కికంగా ఆలో చించడం, సమస్యను పరిష్కరించడం, ఆధారాలతో సమాధానం ఇవ్వడం అనేది అసలు విషయం. మార్చ్ లో జరిగే పబ్లిక్ పరీక్ష కై కార్యాచరణ, ప్రభుత్వం నిర్ణయించిన టైమ్ టేబుల్ అనుసరించి, ఉత్తమ ఫలితాలు తీసుకు రావాలని అందరి అభిప్రాయం అని అన్నారు.

